# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 28 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం ● 16, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల కన్వీనర్‌గా ముద్దగోని భాస్కర్ గౌడ్



**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (నమస్తే ఉదయం):** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల రాష్ట్ర కన్వీనర్‌గా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్‌కు చెందిన డివిజన్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దగోని భాస్కర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ఈ కమిటీ నియామక ఉత్తర్వులు జారీ చేసింది.

# ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణ..





- విశ్వవేదికపై తెలంగాణ బ్రాండ్
- రైతు కూలీలకు త్వరలో 12 వేలు
- గోల్కొండలో స్వాంతంత్ర్య వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రానికి రూ.31,532 కోట్ల పెట్టుబడులు, 30 వేల మందికి ఉద్యోగాలు
- దశాబ్దకాలం తర్వాత తెలంగాణకు స్వేచ్ఛ
- ఏడో గ్యారెంటీగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తున్నాం
- రైతు కూలీలకు త్వరలో 12 వేల సాయం
- గోల్కొండలో స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15(నమస్తే ఉదయం):** రానున్న రోజుల్లో తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్'గా మార్చనున్నామని, అందుకు కార్యాచరణ ప్రారంభమైందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా విదేశీ పెట్టుబడుల సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత నిజమైన ప్రజా పాలన మొదలైందన్నారు. బ్రిటీషువారి దాస్య శృంఖలాల నుంచి దేశం ఏవిధంగా విముక్తి చెందిందో... అదే స్ఫూర్తి, అదే పోరాట పటిమతో అంతిమ పోరాటం చేసి 2023 డిసెంబరు 3న తెలంగాణ స్వేచ్ఛ పొందిందని, రాష్ట్రంలో తొలిసారి ప్రజాస్వామ్యబద్ధ పాలన సాగుతోందన్నారు.

తమ నిర్ణయాల్లో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామని, ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినా సంయమనాన్ని పాటిస్తున్నాం అని చెప్పారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి గోల్కొండ కోటపై మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఎగురవేశాక జాతీయ గీతాలాపన అనంతరం కొత్తగా స్వరపర్చిన జయ జయహే తెలంగాణ గీతాలపన ఆహూతులను అలరించింది. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి రేవంత్ ప్రసంగించారు. "తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటాలనే లక్ష్యంతో నేను, మంత్రి శ్రీధర్‌బాబు అమెరికాలో పర్యటించి, అంతర్జాతీయ దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యాం.

తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించాం. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను పరిచయం చేశాం. బేగరికంచె వద్ద శంకుస్థాపన చేసుకున్న ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, అంతర్జాతీయ మౌలిక సదుపాయాలు, మెట్రో విస్తరణ తదితర ఆలోచనలను వారితో పంచుకున్నాం. జనవరిలో దావోస్ పర్యటనలో భాగంగా రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఇది పెట్టుబడుల ఆకర్షణలో ఒక రికార్డు" అని వివరించారు.

రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం ఇటీవల చేపట్టిన అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతమైందని, 19 అగ్రశ్రేణి కంపెనీలతో చర్చలు జరిపామని, రూ.31,532 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని, తద్వారా 30 వేల మందికి పైగా నేరుగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని వివరించారు. సకల జనులు సుఖశాంతులతో శోభిల్లే తెలంగాణగా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం పాలన అందిస్తుందని హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ.. సంక్షేమానికి పెద్దపీట వేస్తూ విశ్వ వేదికపై తెలంగాణను





సగర్వంగా నిలిపే పాలనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని వ్యాఖ్యానించారు.

### యువతకు ఉద్యోగావకాశాలు

అధికారంలోకి వచ్చిన 3నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని సీఎం తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, ఇప్పటికే గ్రూప్-1 ప్రాథమిక పరీక్షను విజయవంతంగా నిర్వహించామని రేవంత్ అన్నారు. 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీని విజయవంతంగా నిర్వహించామన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కుముళ్లను పరిష్కరించామని, ఇటీవల శాసనసభలో జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టామని తెలిపారు. సింగరేణి సహకారంతో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద సివిల్స్‌లో ప్రాథమిక పరీక్షను విజయవంతంగా పూర్తి చేసిన అర్హులైన యువతకు రూ.లక్ష చొప్పున సాయం చేయాలని నిర్ణయించామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉందని చెప్పారు. గత పదేళ్లలో రాష్ట్ర అప్పు 10 రెట్లు పెరిగిందని, రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు... నిరుడు డిసెంబరు నాటికి రూ.7 లక్షల కోట్లకు చేరిందన్నారు.

### రుణమాఫీపై విపక్షాల రంధ్రాన్వేషణ

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిందని, రాష్ట్రంలోని రైతాంగం ప్రస్తుతం అతి పెద్ద పండుగ జరుపుకుంటోందని రేవంత్ అన్నారు. రుణమాఫీకి ముందు మాఫీ అసాధ్యమంటూ వక్రభాష్యాలు చెప్పిన విపక్షాలు, ఇప్పుడేమో రంధ్రాన్వేషణ మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే... తెలంగాణ రైతుకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందని ఘనంగా చెప్పుకునే రోజు ఇది అని, ఫలితంగా తన జన్మ ధన్యమైందని చెప్పారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.15 వేలను అందించాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని అన్నారు.

సన్న రకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్‌ను చెల్లించాలని నిర్ణయించామని, దీనికి 33 రకాల వరి? ధాన్యాలను గుర్తించామని తెలిపారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ధరణి అమలులో అవకతవకలు, లోపభూయిష్ట విధానాల కారణంగా రైతులకు ఎంతో కష్టం కలిగిందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త సమగ్ర చట్టం తీసుకు రావాలని భావిస్తున్నాం అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని తెలిపారు.

ఇటీవలే బేగరికంచె వద్ద యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నామని, తెలంగాణ విద్యా రంగంలో ఇదొక విప్లవాత్మక మలుపు కాబోతోందని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి 'హైడ్రా' అనే కొత్త సంస్థను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో, కేంద్రంతో స్నేహపూర్వకంగా, సఖ్యతతో వ్యవహరిస్తున్నామని.. రాష్ట్ర విభజనానంతరం అపరిష్కృతంగా మిగిలి పోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవడానికి ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో జరిపిన చర్చలు త్వరలో మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. కాగా, అంతకు ముందు సికింద్రాబాద్‌లోని సైనిక వీరుల స్మారక స్థూపం వద్ద సీఎం రేవంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### 48 గంటల్లోనే రెండు గ్యారెంటీల అమలుతో చరిత్ర సృష్టించాం

బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే ఆరు గ్యారెంటీల్లోని రెండు గ్యారెంటీలను అమలు చేసి, చరిత్ర సృష్టించామని రేవంత్ అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, దీని ద్వారా మహిళలకు రూ.2,619 కోట్లను ఆదా చేశామన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వవైభవాన్ని తీసుకు రావడంలో భాగంగా వైద్య చికిత్సల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య గల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను జారీ చేసే విధానాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమల్లోకి తెచ్చామని, పదేళ్లలో రూ.1200 వరకు ఉన్న సిలిండర్ ధర... ఇప్పుడు రూ.500 తగ్గిందని అన్నారు. ప్రస్తుతం 43 లక్షల మందికి లబ్ధి చేకూర్చుతోందని, సబ్సిడీ కింద వినియోగించిన 85,17,407 సిలిండర్లకుగాను రూ.242 కోట్లను చెల్లించామని అన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్తును వాడే ప్రతిఇంటికి ఉచిత వెలుగులను పంచుతున్నామని, ప్రస్తుతం 47,13,112 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున మొత్తం... 4,50,000 ఇళ్లను ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్మించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు భారీ మొత్తంలో రూ.72,659 కోట్లను కేటాయించామని తెలిపారు.

## ఎందరో వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతం...

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి...

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (నమస్తే ఉదయం):** కూకట్ పల్లి కె పి హెచ్ బి కాలనీ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. అందులో భాగంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ మాజీ కూకట్ పల్లి అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్, సినియర్ కాంగ్రెస్ లీడర్ ఆధ్వర్యంలో 50 మంది యూత్ బైక్ ర్యాలీగా 20 కార్లతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అనేకమైన సీనియర్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని, జాతీయ గీతాన్ని ఆలాపించి సెల్యూట్ చేస్తూ స్వతంత్ర భారత్ కు జై అనే నినాదాలతో ఫోరమ్ మాల్ సర్కిల్ అంతా దద్దరిల్లిపోయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ వేణు తూము, సంజీవరావు, జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ లీడర్ రాజేష్ గౌడ్, మేకల మైఖేల్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బ్లాక్ రేష్మ , బి గోపాల్ చౌదరి, సీనియర్ నాయకులు జార్జ్ హెర్బట్, 115 డివిజన్అధ్యక్షులు కృష్ణా రాజ్ పుత్ర, డివిజన్ కార్యదర్శి లక్ష్మి అరవింద, ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు, రంగస్వామి, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, నల్లి కాంత్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, కొమ్ము బాబు, గిరి, సూరిబాబు, వనజ, విజయలక్ష్మి, చిన్నా విజయ, అపర్ణ, కాంగ్రెస్ నాయకులు నాయకురాలు పాల్గొన్నారు.





## రాజేంద్రనగర్ ఐసిఎంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగురవేసిన ఐ.సి.ఎం. డైరెక్టర్ డాక్టర్ గణేషన్

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ లోని సహకార నిర్వాణ సంస్థ (ఐసిఎం) లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం సంస్థ ఆవరణలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ గణేశన్, ఎం.ఆర్.శ్రీనివాస్ రావు, డైరెక్టర్స్ ముఖ్య అతిదులుగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ మాట్లా డుతూ... ప్రతి వ్యక్తి దేశ సరిహద్దులు రక్షించే ఒక జవాన్‌ని స్ఫూర్తిగా వారి భాద్యతలు నిబద్ధతతో నిర్వహించడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పదాతి దళాల అధికారులు, ఫాకల్టీ, ఐసీమ్, సి.టి.ఐ. సిబ్బంది పాల్గొన్నారు.



## 2 లక్షల హామీ నెరవేర్చాం.. సిగ్గుంటే రాజీనామా చెయ్ హరీశ్!



- ప్రాజెక్టులపై ఎక్కడైనా చర్చకు మేం సిద్ధం.. మరి మీరు?
- కేసీఆర్, కేటీఆర్ , హరీశ్‌లలో ఎవరొస్తారు?
- గోదావరి, కృష్ణా నీళ్లతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
- 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం
- ప్రజలు అండగా నిలిస్తే బీఆర్ఎస్, బీజేపీని బొందపెడతాం
- ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- భద్రాద్రి జిల్లా పూసుగూడెంలో సీతారామ ప్రారంభం
- పాల్గొన్న భట్టి విక్రమార్క, తుమ్మల, ఉత్తమ్, పొంగులేటి

**ఖమ్మం, కొత్తగూడెం, ఆగస్టు 15(నమస్తే ఉదయం):** 'రుణ మాఫీతో తెలంగాణలో రైతులు రుణ విముక్తులై స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా గడ్డపై నుంచి ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపుతామని మేం చెబితే.. చేయలేరని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేసిండు. మేము మాట నిలబెట్టుకుంటే రాజీనామా చేస్తానని చెప్పిండు. ఇప్పుడు మేం పూర్తిగా మాఫీ చేశాం.. వెంటనే హరీశ్ రాజీనామా చేయాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిగ్గు, శరం లేకుండా విమర్శలు చేస్తున్న హరీశ్.. చీము, నెత్తురు ఉంటే రాజీనామా చేయాలన్నారు. సిద్దిపేటలో మళ్లీ ఎలా గెలుస్తాడో చూస్తామన్నారు. రాజీనామా చేయకపోతే ఏట్లో దూకాలని.. అప్పుడు సిద్దిపేటకు పట్టిన చీడ, పీడ వదులుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలను బొందపెట్టడం ఖాయమని.. ఆ సంగతి తాను చూసుకుంటానని, ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీతారామ పంప్‌హౌజ్ మోటార్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా వైరాలో గురువారం 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు భద్రాద్రి జిల్లా పూసుగూడెంలో సీతారామ పంప్‌హౌజ్‌ను ఆయన ప్రారంభించారు. వైరాలో మాట్లాడుతూ.. ఈ సభలో మొత్తం 2 లక్షలలోపు రుణాలున్న రైతులకు రూ.31 వేల కోట్లు మాఫీ చేసినట్లు ప్రకటించారు. కృష్ణా, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు.

సీతారామ ప్రాజెక్టుకు ఎన్ని వేల కోట్లయినా ఖర్చుపెట్టి 2026 ఆగస్టు 15 నాటికి పూర్తి ఆయకట్టుకు నీరందిస్తామని చెప్పారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని, తాము అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పాలన, కాంగ్రెస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, వ్యయాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, డిప్యూటీ సీఎం భట్టి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ వస్తారని, బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, బిల్లా-రంగాల్లో ఎవరు వస్తారో తేల్చుకోవాలని సవాల్ చేశారు. ఏ చౌరస్తాలోనైనా, ఏ సెంటర్‌లోనైనా చర్చకు సిద్ధమని పేర్కొన్నారు.జూలై 18 నుంచి కేవలం 27 రోజుల్లో రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ 8 నెలల్లోనే నెరవేర్చామని వివరించారు. బీఆర్ఎస్ దివాళా తీసి బస్టాండ్లలో అడుక్కుతినే స్థాయికి వచ్చినా ఇంకా మారలేదని ధ్వజమెత్తారు. ప్రజలనే దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు, అసత్యాలతో తిరుగుతున్న బిల్లా రంగాలు అవాకులు చవాకులు పేలుతున్నారని, 17 ఎంపీ స్థానాల్లో ఓడిపోయి, ఏడుచోట్ల డిపాజిట్లు రాని బీఆర్ఎసను బంగాళాఖాతంలో బొందపెడదామని పిలుపునిచ్చారు. సర్వాధికారం చెలాయించినవారు నేడు ఫామ్‌హౌజ్‌ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదన్నారు. వారిపై సానుభూతి చూపితే కాల నాగులకు పాలుపోసినట్లే అవుతుందని వ్యాఖ్యానించారు.

### కేసీఆర్‌కు దడవం.. మోదీకి బెదరం

"బీజేపీని 8 లోక్‌సభ స్థానాల్లో గెలిపిస్తే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. ఆ పార్టీని కూడా ప్రజలు బొంద పెట్టడం ఖాయం. కేసీఆర్‌కు దడవం. మోదీకి బెదరం. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలేసి జైలుకు పంపిన, చంటి బిడ్డల తల్లులపై కర్కశంగా పోలీసులతో దాడులు చేయించిన చరిత్ర బీఆర్ఎసది. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించేందుకు రూ.18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తే రూ8 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీరందించలేకపోయారు. మేం 2026 ఆగస్టు 15 నాటికి పూర్తిచేసి 7 లక్షల ఎకరాలకు నీరందిస్తాం. నెల జీతాలు చెల్లించలేని దుస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాం. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు కల్పించాం. డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. గ్రూప్-1, 2, 3, ఇతర నియామకాల ద్వారా ఈ ఏడాది 65 వేల ఉద్యోగాలు కల్పించబోతున్నాం" అని రేవంత్ పేర్కొన్నారు.

### హరీశ్.. అభినందించకున్నా.. అవమానించొద్దు

బీఆర్ఎస్ వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్న తమను హరీశ్ అభినందించకపోయినా ఫర్లేదని.. అవమానించేలా మాట్లాడొద్దని సీఎం సూచించారు. ప్రాజెక్టులను 80, 60, 40, 20 శాతం పూర్తయినవిగా గుర్తించి ప్రాధాన్య క్రమంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. తాము ఇక్కడికి నీళ్లు చల్లుకోవడానికి రాలేదని, గోదావరి తల్లే తమను నీటితో తడుపుతోందని అన్నారు. హరీశ్ అవసరమైతే సీతారామ జలాలను చల్లుకోవాలని



సూచించారు. రాలేకపోతే రెండు సీసాల్లో కేసీఆర్, హరీశ్‌కు పంపాలని మంత్రి తుమ్మలకు సూచించారు. ఆ నీటిని ఎలా కలుకొపుంటారో వారికి తెలుసునని ఎద్దేవా చేశారు.

సీతారామలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 40 శాతం పనులే జరిగాయని, ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. రూ.10 వేల కోట్ల పని ఉండగా 90 శాతం పనులు పూర్తయినట్లు ఎలా చెబుతున్నారని హరీశ్‌ను సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ నీళ్ల కోసం రోడ్డెక్కని మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియలు ఇప్పుడు ధర్నాలు చేయడం చూస్తుంటే తమ ప్రభుత్వం తప్పకుండా నీళ్లిస్తుందనే నమ్మకం ప్రజల్లో కలుగుతుందన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు15(నమస్తే ఉదయం):** గద్వాల ఎస్ పి కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 08.30 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పి టి . శ్రీనివాస రావు జాతీయ జెండాను ఎగరవేసి సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సిబ్బందికి, జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 77 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మనం సమాజానికి ఏవిధంగా సేవా చేయాలని మన విధులను గుర్తు చేస్తాయని అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చెయ్యాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరిని సమానంగా చూడటం, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు. భిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాల కలయిక మన భారత దేశం అని, ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం , ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని, భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ప్రతి ఒక్కరు తన పనినీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు,ప్రభుత్వం పోలీస్ శాఖ



కానిస్టేబుల్ వెంకటేష్‌కు సేవా పథకం అందజేస్తున్న ఎస్ పి శ్రీనివాసరావు

నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. తరవాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవా దినోత్సవాన్ని పురస్క రించుకొని జూన్-2 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన సేవ పతకాలలో జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపిక అయిన ఏడుగురు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పతకాలు అంద జేశారు.

**సేవ పతకాలు అందుకున్న అధికారులు:**

G. ఈశ్వరయ్య ASI
S.రాజశేఖర్ ARSI
P.వేంకటేశ్వర్లు HC
P. రామి రెడ్డి, HC
ప్రభాకర్ HC
K. ఎల్ల శివచారి AR HC
B. శ్రీనివాస్ HC

స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు పాఠశాల, కళాశాలలకు నిర్వహించిన వ్యాసచన పోటీలలో జిల్లా స్థాయిల్లో నిలిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పి ప్రశంసపత్రాలను అందజేశారు.

1st విన్నార్ శిరీష, MPHW 2nd year, govt Jr కాలేజి, గద్వాల్.

2nd విన్నర్ రాజేశ్వరి,10th క్లాస్, ప్రభుత్వా బాలికల ఉన్నత పాఠశాల గద్వాల్.

3rd విన్నర్ శ్రావణి MPHW 2nd year, govt Jr కాలేజి. గద్వాల్.

అనంతరం రాష్ట్రపతి మెడల్స్‌కు ఎంపీక అయిన ఇద్దరు ఏ.ఎస్సైలు లక్ష్మయ్య, వేంకటేశ్వర్లును జిల్లా ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ శ్రీ కె.గుణ శేఖర్, డి.ఎస్పి సత్య నారాయణ, సైబర్ సెక్యూరిటీ వింగ్ డి.ఎస్పి సత్తయ్య, కార్యాలయ ఏ ఓ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ జమ్మూలప్ప, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రెడ్డి, సైబర్ వింగ్ సీఐ రాజు, గద్వాల్ సిఐ భీమ్ కుమార్, ఆర్ ఐ వెంకటేష్, ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శివరాంపల్లి సెక్షన్ కాలనీలో జాతీయ జెండ ఆవిష్కరిస్తున్న ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వెంకటేష్

## ఎందరో త్యాగధనులా పుణ్య ఫలంతోనే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించింది

**- ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్**

**రాజేంద్ర నగర్ ,ఆగస్టు15(నమస్తే ఉదయం):** ఎందరో స్వతంత్రసమరయోధుల పోరాట ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని శివరాంపల్లి ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకటేష్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, కాలనీలో వాసులతో కలిసి జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా భారత దేశానికి స్వాతంత్రం ప్రాముఖ్యత, నాటి మహనీయుల పోరాటం తదితర అంశాలపై మాట్లాడారు. అదే విధంగా ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం అధ్యక్షులు ఆర్. కమలేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు డి.రమేష్, ఎన్.శేఖర్, కమలేష్ కుమార్, ఉపాధ్యక్షులు డి.ఆంజ నేయులు, రమాకాంత్, కోశాధికారి బుచ్చిలింగం, కార్యదర్శి పి.ప్రకాశ్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు సిద్ధం శ్రీనివాస్, శ్రీధర్, ప్రభాకర్, శ్రీనివాస్, నరసింహ, రవీందర్ రెడ్డి, గణేష్, కాలనీవాసులు కే శ్రీనివాస్, వెంకటేష్ సతీష్ లు పాల్గొన్నారు.

## శివరాంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 15(నమస్తే ఉదయం):** శివరాంపల్లిలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యాపీఠం ప్రాంత సహకార దర్శి, విద్యుత్ పరిషత్ కార్యదర్శి అర్ధ చంద్ర ప్రకాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పాఠశాల ప్రధమ



అధ్యక్షులు, గ్రామ పెద్దలు శ్రీరామ్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ , సమితి అధ్యక్షులు సదాల చంద్రా రెడ్డి , లైన్స్ క్లబ్ 320 బి జంట నగరాల అధ్యక్షులు జీతన్ బేడా , రీతుఅగర్వాల్ , లైన్స్ క్లబ్ మెంబర్స్ అందరూ, కార్యరర్శి గొట్టి అనిల్ , సహకార దర్శి, పూర్వ విద్యార్థి శీల సంతోష్ , కాంటేకార్ హరికిషన్ చెరుకుపల్లి సుజన్ రెడ్డి, ప్రధాన చార్యుల లు శ్రీనివాస్ ,సమితి సభ్యులు, కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు, పోషకులు పూర్వ విద్యార్థులు, ఆచార్య బృందం వేడుకలో పాల్గొన్నారు

## జలమండలిలో ఘనంగా స్వాంతత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు15(నమస్తే ఉదయం):** జలమండలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగ



ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం స్వీకరిస్తున్న ఎండి అశోక్ రెడ్డి

దారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో ఈఎన్ సి & రెవిన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు ఎం.అమరేందర్ రెడ్డి, ఖాజామోహినుద్దీన్ యునియన్ నాయకులు, ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు అందజేసిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 15(నమస్తే ఉదయం):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఘనంగా జరిగాయి. గురువారం

బాబు రెడ్డి నగర్ విద్యానికేతన్ హై స్కూల్లో మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు విద్యానికేతన్ యాజమాన్యం ప్రథమ బహుమతి 5వేలు, రెండో బహుమతి 2500 రూపాయలు విద్యార్థులకు బహుమతులు



విద్యానికేతన్ హై స్కూల్‌లో జాతీయ జెండా ఎగరవేసిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్

మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ హై స్కూల్ చైర్మన్ లక్ష్మణ్,టిఆర్ఎస్ నాయకులు ఉప్పల శీను ,అశోక్ కుమార్, సునీల్ ,కార్తీక్ ముదిరాజ్, మోహన్, విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు మృతికి రు 5వేలు, తనుజ 5వేలు, భువనేశ్వరి 5వేలు, అమిత్ 2500, శివమ్మ 2500లకు రూపాయల నగదును అందజేశారు.

## భారతదేశ ప్రజలందరూ దేశభక్తిని గుండెల్లో నింపుకొని జరుపుకునే పండుగ స్వాతంత్ర దినోత్సవం...

**78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...**

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (నమస్తే ఉదయం):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాలానగర్ డివిజన్(120) ఫిరోజ్‌గూడ, అరుంధతి అపార్ట్మెంట్ సమీపంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ యావత్ భారతదేశ ప్రజలు దేశభక్తిని గుండెల్లో నింపుకొని జరుపుకునే పండుగ స్వతంత్ర దినోత్సవం అని అన్నారు. తెల్ల దొరల నుండి బానిస సంచల నుంచి విముక్తి పొంది మనం స్వాతంత్రం పొందిన ఒక్కరోజు ఈరోజు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బందీగా బాలనర్సిహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాధారి శ్రీను, బాలరాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజనంద్ శేఖర్, డివిజన్ ఓబీసీ మాజీ చైర్మన్ నరేష్, తిరుపతయ్య యాదవ్, ఎడ్ల అశోక్, కృష్ణ మూర్తి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సాతర్ల గ్రామంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన కార్యదర్శి నారాయణ**

**ఇటిక్యాల, ఆగస్టు15(నమస్తే ఉదయం):** గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం తో దేశానికి స్వాతంత్రం సిద్ధించిందన్నారు.



## బుద్వేల్ జలమండలి సబ్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరవేసిన డీజీఎం జహూర్ అలీ**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ కార్యాలయంలో 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం బుద్వేల్‌లోని జలమండలి సబ్ డివిజన్ కార్యాల



జలమండలి సబ్ డివిజన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన డీజీఎం జాహూర్ అలీ

యంలో డీజీఎం జహూర్ అలీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి హైదర్గూడ సెక్షన్ మేనేజర్ శ్రావ్య రెడ్డి, జే టి ఓ లు జావిద్, అఖ్తర్ అలీలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్వేల్ చౌరస్తాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగురవేసిన బిజెపి దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు కోరని సదానందం**

**రాజేంద్రనగర్,ఆగస్టు15(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ ఇందిరాగాంధీ చౌరస్తాలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానందం ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.




జలమండలి సబ్ డివిజన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన డీజీఎం జాహూర్ అలీ

## లక్ష్మీగూడ విజేత టాలెంట్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరవేసిన ఎస్ఐ రాములు**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 15(నమస్తే ఉదయం):** రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ గూడ గ్రామం విజేత టాలెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మైలర్ దేవ్‌పల్లి సబ్ఇన్స్పెక్టర్ రాములు ముఖ్యఅతిథిగా పాల్గొ ని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మైలర్ దేవ్ పల్లి లక్ష్మి గుడా విజేత టాలెంట్ స్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్సై రాములు



## ఎందరో పోరాట యోధుల త్యాగ ఫలమే దేశ స్వాతంత్ర్యం

**- బిజెపి చేవెళ్ల పార్లమెంట్ దళిత మోర్చా కన్వీనర్ జోగి రవి**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 15(నమస్తే ఉదయం):** మైలార్ దేవపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ చౌరస్తాలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీజేపీ పార్టీ ఎస్టీ మోర్చా మైలర్దేవపల్లి డివిజన్ కార్యదర్శి పి.రామారావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు . గురువారం ఈ వేడుకలకు బిజెపి చేవెళ్ల పార్లమెంటు దళిత మోర్చా కన్వీ నర్ జోగి రవి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా జోగు రవి మాట్లాడుతూ... ఎందరో పోరాట యోధుల త్యాగ ఫలమే దేశ స్వాతంత్ర్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఓ బి సి మోర్చా కార్యదర్శి నెలుట్ల జగన్, వార్డ్ మెంబర్ కె.శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు వల్లూరి శ్రీనివాస్,లింగని కృష్ణ,మధుసూదన్ రెడ్డి,మాదవులు,సిద్ధులు,రాంబాబు, అమిత్,దినకర్, మహేశ్వర్ రెడ్డి,హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉప్పల్,ఆగస్టు15(నమస్తే ఉదయం):**
ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ స్వేచ్ఛ దగ్గర జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అల్వాల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మల్కాజిగిరి, ఆగస్టు 15(నమస్తే ఉదయం):** అల్వాల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా



**ఆల్వాల్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, అల్వాల్ సర్కిల్ కొ కన్వీనర్ సి ఎల్ యదగిరి, లక్ష్మీకాంత్ రెడ్డి, నాగేశ్వర్ రావు, కొండల్ రెడ్డి, ఉదయ్, సూర్య కిరణ్, యం.కె.నరేష్, కేబుల్ శేఖర్, సదనంద్, జ్యోతి యాదవ్, నిర్మల మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హాజరయ్యారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఉచిత అంబులెన్స్ అందజేత

**మల్కాజిగిరి, ఆగస్టు 15(నమస్తే ఉదయం):**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఉచిత అంబులెన్స్ అందజేశారు. అరుంధతి హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం వెళ్లే వారికి ఉచితంగా ఈ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు.



**ఉచిత అంబులెన్స్ అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





# గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి & ప్రభుత్వ సలహాదారు ఎ. పి. జితేందర్ రెడ్డి - ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు15(నమస్తే ఉదయం):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాలు కొన సాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి & ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్య క్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు.

ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందాని, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకూ 86లక్షల 32వేల 171 మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్నికి 30కోట్ల 68లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా, 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వైద్య పరిమితి పెంచడం వల్ల జోగుళాంబ గద్వాల జిల్లాలో 3,830 మంది పేదలు చికిత్సలు పొందగలిగారని అన్నారు. నిరుపేదలైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికల నిజం చేయాలని ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తోందని, ఈ పథకం క్రింద 4 లక్షల 50 వేల గృహాలు



నిర్మాణాలకు, ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు.

మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమం చేపడుతోందని, దీని వల్ల జిల్లాలో 87,751 మందికి లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకూ 48,683 మంది వినియోగ దారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని దీనికి గాను ప్రభుత్వం 1 కోటి 29 లక్షల 72 వేల రూపాయల సబ్సిడీ అందించబడుతోందని అన్నారు.

గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకూ 1 లక్ష 40 వేల 440 జీరో బిల్లులు జారీ చేయబడ్డాయని మొత్తం 76,358 కుటుంబాలకు లబ్ధిచేకూరుతోందని, ఈ పథకం కింద ఇప్పటి వరకూ ప్రభుత్వం 3కోట్ల 67లక్షల 68వేల రూపాయలను సబ్సిడీ అందజేసిందని అన్నారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 41,638 మంది రైతన్నలకు 318కోట్ల 83లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు.

అనంతరం బాల భవన్ విద్యార్థులచే దేశ భక్తి నృత్యం, పంజాబీ నృత్యన్ని పలువురునీ అలరించింది. కే.జి.బి.వి బాలికల ఉండవెల్లి విద్యార్థులచే పిరమిడ్స్ ప్రదర్శన, ఎస్.ఆర్ విద్యానికేతన్ విద్యార్థులచే నృత్యం, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన, "కే.జి.బి.వి బాలికల గద్వాల్ విద్యార్థులు చెట్ల ప్రాముఖ్యత తెలియజేస్తూ అందమైన నృత్యంతో అలరించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రగతి విద్యాలయం విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు.

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

తదనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు ఎలెక్ట్రానిక్ ట్రై సైకిల్స్ మూడు , ట్రై సైకిల్స్ తొమ్మిది అందజేశారు.

**ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**

అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాత్రంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగ రావు, శ్రీనివాస రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్, ఏ. ఓ. వీరభద్రప్ప, అడిషనల్ ఎస్పీ గుణ శేఖర్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల పటిమతో స్వాతంత్రం లభించింది

**పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...**

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (నమస్తే ఉదయం):**
ఎందరో స్వాతంత్ర సమరయోధుల పటిమతో స్వాతంత్రం లభించిందని పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతా కాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మనం ఇంత సంతోషంగా, స్వేచ్ఛగా ఉన్నామంటే అలనాటి స్వాతంత్ర సమర యోధుల త్యాగఫలితమే అని అన్నారు. భారతీయులం ప్రతీ ఒక్కరం వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ



కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మారేళ్ల శ్రీనివాస్, ఎడ్ల సంపత్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, తడికల రాజిరెడ్డి, డాకురి అక్కి రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, రాజనర్సింహ రెడ్డి, మాయ బాలనర్సయ్య, శరత్ రెడ్డి, ఆడెపు ప్రభాకర్, రొండ్ల రవీందర్ రెడ్డి, కృపాల్ రెడ్డి, రమేష్ గుప్త, మోహన్ రెడ్డి, వీరన్న, సాయి బాబ, మల్లేష్ యాదవ్, రాజిరెడ్డి, యాదగిరి వడ్డెర, రొండ్ల మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేన రెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి మేస్త్రి, శ్రీనివాస్ రెడ్డి, సాంబ శివుడు, రాజేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, నరసింహ ముదిరాజ్, వేంకటేశ్వర రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేష్, రవి, దామోదర్ రెడ్డి, బాల శౌరి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, రాములు, నాగరాజు, కొల వేంకటేశ్వర రావు, దశరథ్, వెంకట్ రెడ్డి, రవి, భాస్కర్, లక్ష్మమ్మ యాదవ్, భూలక్ష్మి, ప్రకాష్, సోమి రెడ్డి, రాజు మరియు ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం: బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి

**టిఆర్ఎస్‌లో చేరిన ఎన్ఎస్‌బిఐ నాయకుడు**

**శంషాబాద్,ఆగస్టు 15( నమస్తే ఉదయం):**
శంషాబాద్ మండల ఎన్ఎస్‌యుఐ నాయకుడు అభిషేక్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్‌లో చేరారు. అభిషేక్ తోపాటు దాదాపుగా 50 మంది ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న భ్రమలు తొలగిపోతున్నాయని ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారని అన్నారు. 8 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మరింత పెరిగిపోయాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పటం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా డిసిసిబి డైరెక్టర్, మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్, లీగల్ సెల్ నాయకుడు కొనమొల్ల శ్రీనివాస్, కూచిరెడ్డి శంకర్ రెడ్డి,శంషాబాద్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు. గౌస్ పాషా. బూర్కుంట మహేష్. నంది గామ రాజశేఖర్ గౌడ్. చిన్నగండు రాజేందర్.నాగం గిరిముదిరాజ్. గూడెపు అశోక్ సేగు అశోక్ కుమార్.. చలివేంద్రి వెంకట్ రెడ్డి, నాగేష్ ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.



**ఎన్ ఎస్ యు ఐ నాయకుడు అభిషేక్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి**



## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (నమస్తే ఉదయం):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, 121 కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు స్వాతంత్ర్య దినోత్సవ సంబురాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్, శివ కుమార్, రఘు గౌడ్, పరశురాం, కుమార్ యాదవ్, శంకర్రావు, మెరాజ్ భాయ్, గణేష్ రాములు, శోభన్ రావు, ఏక్ నాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్

**శంషాబాద్, ఆగస్టు 15(నమస్తే ఉదయం):** అమరుల త్యాగాలను స్మరించుకోవాలని చిన్న గోల్కొండ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్ సూచించారు. లక్షలాదిమంది త్యాగధనులు చేసిన ప్రాణదానాలు బలిదానాల కారణం




గానే భారతదేశానికి విముక్తి లభించిందని ఆయన పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్న గోల్కొండ సింగిల్ విండో కార్యాలయం వద్ద గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విదేశీ పాలనలో మగ్గిన భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ఎంతోమంది అమరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి బలిదానం చేశారని అన్నారు. వారి త్యాగాలను బలిదానాలను సదాస్మరించుకుంటూ దేశంపై గౌరవాన్ని భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మోహన్ రావు. రైతులు సహకార సంఘం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కిషన్‌గూడలో రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా...

**శంషాబాద్,ఆగస్టు 15(నమస్తే ఉదయం):** శంషాబాద్ మున్సిపల్ 11వ వార్డు కిషన్‌గూడలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జాతీయజండా ఎగరవేసిన కౌన్సిలర్ పారేపల్లి లావణ్య




కిషన్‌గూడ జడ్‌పిహెచ్‌ఎస్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

శ్రీనివాస్ గౌడ్. అంగన్వాడి కేంద్రం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లోని వివిధ ఆఫీస్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధరూర్ మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ధరూర్, ఆగస్టు 15(నమస్తే ఉదయం):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ధరూర్ మండల కేంద్రంలో, మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, రాజకీయ పార్టీలు, విద్యా సంస్థల వారు ఘనంగా, వైభవంగా ఉత్సాహంగా, సంతోషంగా నిర్వహించి మిఠాయిలు పంచారు. మండల పరిషత్‌లో ఎంపిడిఓ మంజుల, ఎంపీఈఓ గఫర్, తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అబ్దుల్ షుకూర్, తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు




జాతీయ జెండాలు ఎగురవేసి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. అనంతరం విద్యార్థులకు సీట్లు, పండ్లు పంచిపెట్టారు.



ఎస్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎస్పీ టి.శ్రీనివాస్ రావు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్

# గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### వాడవాడలా రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు15(నమస్తే ఉదయం):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీల, ప్రజాసంఘాల కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఘనంగా జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి & ప్రభుత్వ సలహాదారు ఎ. పి. జితేందర్ రెడ్డి జాతీయపతాకావిష్కరణ చేయగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగ రావు, శ్రీనివాస రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్ లు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బి.ఎం.సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాత్రంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా పరిషత్‌లో జడ్పీ సీఈవో కాంతమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాంచందర్, గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణాకర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ జాతీయ పతకావిష్కరణ చేయగా మున్సిపల్ కమీషనర్ దశరథంతో పాటు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కోర్టులో ఇన్‌చార్జి జిల్లా న్యాయమూర్తి జాతీయ పతాకావిష్కరణ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో అధికారి రామాంజనేయులు జాతీయ జెండా ఆవిష్కరించగా గ్రంథపాఠకులు పాల్గొన్నారు.

గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో పాటు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ జెడ్పీ చైర్ పర్సన్ కార్యాలయంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తో పాటు మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా నాయకులు హనుమంతునాయుడు, నాగర్ దొడ్డి వెంకట్రాములు, మాజీ జెడ్పిటిసి బాసుహనుమంతు నాయుడు, నాయకులు, జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి,కౌన్సిలర్లు, నాయకులు, సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సిపిఎం



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయుడు

కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామిలు జాతీయ పతాకావిష్కరణలు చేశారు. పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలు, హాస్టల్స్, కేంద్రీయ, కస్తూరిభా, ఆదర్శ, మైనార్టీ, గురుకుల, సంక్షేమ పాఠ శాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ఉన్నతాధికారులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యా యులు, వార్డెన్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట పట్టణ, మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొత్తకోట,ఆగస్టు15(నమస్తే ఉదయం):** కొత్తకోట పట్టణ, మండల పరిష పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మహిళా సమాఖ్య భవనం, శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో కళాశాల చైర్మన్ వి.గంగాధర్, ప్రిన్సిపల్ జీవి జయప్రకాష్‌లో జాతీయ జెండాను ఎగరవేశారు.కొత్తకోట చౌరస్తా లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ ,మాజీ జెడ్పీటీసీ, ఐటిఐ కళాశాల చైర్మన్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు ,వివిధ పార్టీల నాయకులు, స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.




కొత్తకోట శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో జాతీయ జెండా నెరవేస్తున్న కళాశాల చైర్మన్ వి గంగాధర్





ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న వేము సాహితీసాంస్కృతిక సేవాసంస్థ చైర్మన్ వేము వందనం

# గద్వాల బాలిక ఉన్నత పాఠశాలలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు15(నమస్తే ఉదయం):** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థుల ర్యాలీని 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ జండా ఊపి ప్రారంభించారు.

ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులందరికి 78వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారుభారత దేశ స్వాతంత్ర్యం కోసం ఏంతో మంది మహానుభావులు ప్రాణాలర్పించి మనకు స్వాతంత్ర్యం అందించారు.

పరాయి దేశపు పాలనలో బానిస సంకెళ్ల నుంచి విముక్తి కొరకై, వీరోచిత మైన పోరాటాలతో సాధించిన స్వతంత్రానికి అక్షరాల 78 సంవత్సరాలు.స్వేచ్ఛను ప్రసాదించిన ప్రతి ఒక్క స్వాతంత్ర సమరయోధుడి త్యాగం చిరస్మరణీయం అని అన్నారు.ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపు కుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు .వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగా లని తెలియజేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసి, పోరాడిన త్యాగధనులను ఈ సందర్భంగా గుర్తు చేశారు.

మహానుభావుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఎమ్మెల్యేతో పాటు మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు సీనియర్ నాయకులు గోవిందు, ధర్మానాయుడు, మౌలా తదితరులు పాల్గొన్నారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733